యాంత్రీకరణతో ఉపాధి కోల్పోతున్న కూలీలు

- దేశ సంపదను దోచుకునే కార్పొరేట్‌కు తిలోదకాలు....
- ఇస్కాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నర్సింహులు ధ్వజం
- నిరుద్యోగాన్ని పెంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు...
- సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి విమర్శ

విశాలాంధ్ర-నరసన్నపేట : దేశంలో పలు రంగాల్లో యాంత్రీకరణకు పెద్దపేట వేయటంతో రోజువారీ కూలీలు ఉపాధి కోల్పోతున్నారని ఇస్కాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సనపల నర్సింహులు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వర్క్‌షాప్ జిల్లా స్థాయి సమావేశం ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొన్న శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో జరిగిన రైళ్ళ దుర్ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సింహులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులు, కర్షకుల పట్ల కఠినమైన చట్టాలను ప్రవేశపెడుతూ, దేశ సంపదను దోచుకొనే కార్పొరేట్ సంస్థలకు కోట్లాది రూపాయలు కట్టబెడుతోందని విమర్శించారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కల్పించకుండా విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో పాటు ఎల్‌ఐసి, రైల్వే, పలు బ్యాంకులను ప్రైవేటీకరణ చేసి, కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు చట్టాలను సవరణ చేసి, దేశాన్ని భవిష్యత్తులో ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రం విషయానికొస్తే ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతీ జనవరి నెలలో జాబ్ క్యాలండర్‌ను విడుదల చేసి, నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని చెప్పి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తయినా, నిరుద్యోగులకు ఎటువంటి నిరుద్యోగ భృతి కల్పించలేదని తెలిపారు. దీంతోపాటు పలు రంగాలకు చెందిన నిధులను సంక్షేమ పథకాల పేరుతో పక్కదోవ పట్టించి, ప్రభుత్వ ఉద్యోగులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామమూర్తి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగుల శాతం అధికమవుతోందని, ఎన్నికల ముందు నిరుద్యోగులకు హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు, నేడు అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళయినా జాబ్ క్యాలండర్ విడుదల చేయకుండా, నిరుద్యోగ యువతకు మొండిచేయి చూపిస్తు న్నాయని దుయ్య బట్టారు. అనంతరం సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు చాపర సుందర్‌లాల్ మాట్లాడుతూ కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం వైఫల్యాలు రోజు రోజుకి ఎక్కువవుతున్నాయని, దీనికి ఉదాహరణే ఒడిసాలోని బాలాసోర్ వద్ద రైలు ప్రమాదమని తెలిపారు. గత బ్రిటీష్ హయాంలో నిర్మాణం చేసిన ట్రాక్‌లపై స్పీడ్ పెంచిన రైళ్ళను పంపించటంతో పలు దుర్ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు.

ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో యువత పెద్దఎత్తున తమ హక్కులను సాధించుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మొజ్జాడ యుగంధర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర వెంకటరమణ, ఏఐవైఎఫ్ నాయకులు, సాంబశివరాజు, రాము, ఆమోస్, కృష్ణ, వాసు, వెంకటరావు, నెయ్యిల నారాయణరావు, ఎన్‌టివి.మధుసూధనరావు, నెయ్యిల మన్మధరావు, కర్ణవీరుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అమిత్‌షా పర్యటనను నిరసిస్తూ నిరసనలు తెలపాలి

వామపక్ష నాయకులు బలగ శ్రీరామ్మూర్తి, డీ.గోవిందరావులు పిలుపు

విశాలాంధ్ర-గార: రాష్ట్రానికి ద్రోహం చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ పర్యట నను నిరసిస్తూ ఈ నెల 8న జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తిలు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలోని క్రాంతి భవన్ లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మోదీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లయిన సందర్భంగా బీజేపీ ఈ నెల 8న విశాఖలో బహిరంగసభ నిర్వహిస్తోందన్నారు. ఆ సభకు అమిత్ షా హాజరు కానున్నారని తెలిపారు. అమితా పర్యటనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేపట్టాలని వామపక్షాలు పిలుపు నిస్తున్నాయన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన రాష్ట్రానికి ప్రత్యేక హెూదాతో పాటు ఇతర హామీలను తుంగలో తొక్కిందన్నారు. ప్రత్యేకహెూదా ప్రసక్తే లేకుండా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, విభజన చట్టంలోని హామీలు అరకొరగా అమలు చేసిందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పత్యేక నిధుల ఊసేలేదని, పోలవరం నిర్మాణానికి కేంద్రం నిధులు విడుదల చేయ కపోగా రూ. 2 లక్షలు పైగా ఉన్న నిర్వాసితుల పునరావాసం కోసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. విశాఖ స్టీల్ప్లాంట్ను ప్రయివే టీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. నిత్యావసరాలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధర లను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందన్నారు. కార్పోరేట్లకు ప్రజా సంపదను దోచిపెడుతూ రాష్ట్రానికి, దేశ ప్రజలకు ద్రోహం చేసిన బీజేపీ తొమ్మిదేళ్ల పాలన ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. జీడికి మద్దతు ధరకు ఈ నెల 8న జరగాల్సిన జీడి రైతుల ధర్నా 14కు వాయిదా వేసినట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ శ్రీకాకుళం నగర సహాయ కార్యదిర్శి కొమర భాస్కరరావు పాల్గొన్నారు.

ఎవడైతే మాకేంటి..!

- అగని ఆక్రమణలు
- మెకానిక్‌ల స్థలం కబ్జా..?

విశాలాంధ్ర-పలాస: ఎవడైతే మాకేంటి.. అన్న చందంగా వైకాపా చోటా నాయకుల అగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఇద్దరు వలస నాయకులు వార్డు ఇన్‌చార్జీల పేరుతో ఇప్పటికే ప్రభుత్వ భూములు, కొండ కాలువలు అక్రమణలకు పాల్పడి అమ్మకాలు జరిపి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు ఉండగా తాజాగా 16 ఏళ్ల క్రితం మెకానిక్ కార్మికులకు సూదికొండ వద్ద ప్రభుత్వం ఇచ్చిన 3వేల చదరపు అడుగుల స్థలాన్ని ఆక్రమించేందుకు వీరు ప్రయత్నించడం వారంతా అడ్డుకోవడంతో చోటా నాయకులు పలాయనం చిత్తగించిన సంఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జంట పట్టణాల్లో భూ ఆక్రమణలకు సంబంధించి తమ వారి ప్రమేయం ఏమీ లేదని అనవసరంగా పత్రికలు, ఆ నలుగురు, ఆ ఇద్దరు పేరు మీద దుష్ప్రచారం చేస్తున్నారని సాక్షాత్తు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఇటీవల మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బారులో స్పష్టం చేసిన సంఘటన మరవక ముందే ఆక్రమణలు జరగడం విస్తుగొల్పుతుంది. వైకాపా నేతల ఆక్రమాలపై సర్వే నెంబరుతో సహా ప్రతిపక్ష నాయకులు ఫిర్యాదు చేసినా అక్రమణలకు సంబంధించి ఎటువంటి చర్యలు లేకపోవడంతో తాజాగా వైకాపా ఇన్‌చార్జీలు ఇద్దరు సూదికొండ వద్ద కబ్జాలు చేసి అమ్మకాలు జరిపి శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తున్నారు. నిత్యం నేరుగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దృష్టికి వీరి అగడాలను పార్టీ నాయకులే ఫిర్యాదులు చేస్తున్నా ఏమీ చేయలేని పాలుపోని స్థితిలో ఉన్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో వీరి అగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. గతంలో పట్టాలిచ్చిన వారి స్థలాలను తమ మందీమార్బలంతో ఆక్రమణలకు గురి చేసి సెటిల్‌మెంట్లు కూడా పాల్పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నెమలికొండ వద్ద ఫ్లై ఓవర్ వంతెన నిర్వాసితులకు కేటాయించిన స్థలాలు దర్జాగా అమ్ముకుంటున్నా రెవిన్యూ శాఖ నిమ్మకునీరెత్తినట్లు ఉండడం నాయకుల ఒత్తిళ్లే కారణమని ప్రచారం జరుగుతోంది. సూదికొండ ప్రాంతంలో రెండు ఎకరాల స్థలంను నిర్వాసితులకు కేటాయించగా ఇప్పటికే ఎకరాకు పైగా అమ్మకాలు జరిపిపోయాయి. నిర్వాసితులకు ఏమి భూములిస్తారో రెవిన్యూ అధికారులే స్పష్టం చేయాల్సి ఉంది. మథర్‌థెరిస్సా స్కూల్ వెనుక భూములు కొండ నుంచి పురుషోత్తపురం ఎర్రచెరువు వరకు సుమారు 6 ఎకరాలకు పైగా పారే బట్టీ ఉండేది. ప్రస్తుతం వాటి నామరూపాలు లేకుండా నిర్మాణాలు జరిగిపోయాయి. పక్క సర్వే నెంబర్లు వేసి పక్కాగా రిజిస్ట్రేషన్లు చేయడం విశేషం. ఒక వేళ ప్రకృతి అనుకూలిస్తే భారీ వర్షం పడితే వాటి నీరు కొండ కాలువ బట్టీ నుంచి ప్రవహించాల్సి ఉండగా ఆ ఇద్దరి ఆక్రమణల అమ్మకాలు వలన వరద నీరు వస్తే నెమలికొండ దిగువ ఉన్న గృహాలన్ని నీటికి కొట్టుకుపోవడం ఖాయమని సాక్ష్యాత్తు రెవిన్యూ అధికారులే చెబుతుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉండగా సూదికొండపై కూడా ఇదే రకమైన అక్రమణలు జరుగుతున్నాయి. ఇక్కడ ఎకరాలకు ఎకరాలు కంకర మాయం చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారు. రెండు రోజులు క్రితం టెక్కలి మైనింగ్ అధికారులు మినరల్ సెస్ (పన్నులు) వసూళ్లు చేసే విశ్వ సముద్ర సిబ్బంది వెళ్లి సూదికొండను పరిశీలించి రెవిన్యూ అధికారుల దృష్టికి కంకర తవ్వకాలు తీసుకువెళ్లారు. ఇంతవరకు ఎటువంటి చర్యలు లేకపోవడంతో దీనిపై నాయకుల ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా అన్నది స్థానికులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందనే ముందు చూపుతో దేగలా ఆ పార్టీలోకి చేరిన వారే వార్డు ప్రతినిధుల అవతారం ఎత్తి గుడి, గుడిలో లింగాన్నే మింగుతున్న ఈ నాయకుల వలన భవిష్యత్‌లో వైసీపీ పార్టీకే ముప్పు వాటిల్లే ప్రమాదముంది. రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో పాటు ఆ పార్టీ సీనియర్ నాయకులు స్పందించి వారిని అడ్డుకట్ట వేయకపోతే వారు ఆక్రమించిన భూములు వీరి ఖాతాలో చేరే ప్రమాదముంది తస్మత్ జాగ్రత్త.

ఇద్దరిని కాపాడబోయి మృత్యు ఒడిలోకి...!

- పొడుగుపాడులో విషాదఛాయలు

ఫైల్ ఫోటో

విశాలాంధ్ర-కోటబొమ్మాళి:మండలం శ్రీజగన్నాధపురం పంచాయతీ పొడుగుపాడు గ్రామానికి చెందిన బోడ్డేపల్లి వెంకటరమణ (20) మంగళవారం వంశధార కాలువలో మునిగి మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఇద్దరు పిల్లలు ఆకతాయిగా వంశదార కాలువోలకి స్నానానికి దిగి మునిగితెలుతూ కాలువులో కొట్టుకుపోతుండగా గ్రామానికి చెందిన ఓ మహిళ కేకలు వేయడంతో సమీపంలో ఉన్న వెంకటరమణ పరుగున వచ్చి ఆ ఇద్దరిని రక్షించే క్రమంలో ఇద్దరిని చేరో భుజంపై కూర్చోబెట్టుకొని ఒడ్డుకు చేర్చే తరుణంలో తాను మునిగిపోయాడు. అయితే భుజాలపై ఉన్న ఇద్దరు అకతాయిలు ఎలాగో ఒడ్డుకు చేరుకున్నారు. అయితే వెంకటరమణ ఎప్పటికి బయటకు రాకపోవడంతో పిల్లలు గ్రామస్థులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్థులు వచ్చి కాలువలో గాలించగా వెంకటరమణ కాలుకు తగలడంతో వెలికి తీశారు. అప్పటికే కొన ఊపిరితో ఉన్న వెంకటరమణను 108 సహాయంతో నరసన్నపేట అసుపత్రికి తరలిస్తుండగా ఉన్న కాస్త కొన ఊపిరి ఆగిపోవడంతో వెంకటరమణ మృతి చెందినట్లు 108 సిబ్బంది నిర్ధారించుకొని ఇంటికి తీసుకువచ్చారు. వెంకటరమణ టెక్కలి డిగ్రీ కళాశాలలో బిఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. చేతికి అందివచ్చిన కొడుకు కళ్లేదుటే మృతవాత పడడంతో తండ్రి రామారావు, తల్లి తులసమ్మ లతో పాటు బంధువులు, గ్రామస్థుల రోదనలు మిన్నంటాయి. రామారావు తులసమ్మలకు ఇద్దరు కుమారులు కాగా వెంకటరమణ మొదటి సంతానం, రెండో కుమారుడు వేణు కోటబొమ్మాళిలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే ఈ విషయం పై పోలీసులకు ఎటువంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు.

ఆపన్నులకు భగత్‌సింగ్ ట్రస్ట్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కుంటిభద్ర కేంద్రంగా సేవాలందిస్తున్న భగత్‌సింగ్ ట్రస్ట్ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా కష్టాల్లో ఉన్న రెండు కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించి చేయూతనిచ్చారు. ప్రమాద వశాత్తు మృతిచెందిన మధనాపురం గ్రామం ఆసరా సురేష్ కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని భగత్‌సింగ్ ట్రస్ట్ మృతుని భార్యకు అందజేసింది ఆర్థిక సాయంతోపాటు రెండు నెలలకు సరిపడే బియ్యం ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు. అదేవిధంగా కొత్తూరుకు చెందిన బొమ్మాలి బాబురావు కుటుంబం ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

విశ్వసముద్ర ధోరణికి నిరసనగా క్రషర్ యజమానుల ధర్నా

పోలీసుల జోక్యంతో ఆగిన ధర్నా

విశాలాంధ్ర-పొందూరు : వైసీపీ ప్రభుత్వం మైనింగ్ క్వారీ నిర్వహనలో తీసుకువచ్చిన నూతన విధానంలో బాగంగా జిల్లాలో విశ్వసముద్ర సంస్థ క్వారీలు, క్రషర్లపై చూపుతున్న పెత్తనం, సంస్థ అవలంభిస్తున్న ధోరణికి నిరసనగా మండలంలోని క్రషర్ యజమానులు, క్వారీ నిర్వాహకులు, క్వారీలు, క్రషర్లపై ఆధారపడిన వాహనయజమానులు మంగళవారం రోడ్డుపై రెండు గంటలపాటు ధర్నా చేయడంతో ట్రాఫిక్ బారీగా నిలిచిపోయింది. విశ్వసముద్ర సంస్థ యాజమాన్యం సమస్యను తక్షణం పరిష్కరించేవరకు ధర్నాను విరమి ంచేదిలేదని భీష్మించుకుకూర్చోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వివరాలలోకి వెళితే ప్రభుత్వం నూతన విధానం తీసుకువచ్చేంత వరకు క్రషర్ నిర్వాహకులు క్యూబిక్ మీటర్ నల్లరాయికి ప్రభుత్వానికి రూ.210. 64 చెల్లించేవారు. వైసీపీ ప్రభుత్వం నూతన విధానం తీసుకువచ్చిన తరువాత మైనింగ్ సీనరీస్ కలెక్షన్ ప్రవేటు సంస్థలకు అప్పగించింది. నల్లరాయి క్వారీలు, గ్రానైట్ క్వారీలు, మట్టి, గ్రావెల్ క్వారీలకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో సీనరీస్ వసూలుకు విశ్వసముద్ర సంస్థకు రూ 12.64 లక్షలకు అప్పగించింది. క్వారీ నిర్వాహకులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీనరీస్ విశ్వసముద్ర సం స్థకు చెల్లించాలి. సరుకులను తరలించే వాహనాలకు వేబిల్లులు విశ్వసముద్ర పేరునే అం దిస్తారు. అయితే విశ్వసముద్ర సంస్థ మధ్యవర్తులను నియమించుకుని వేబిల్లులను బ్లాక్చేసి ఎక్కువ మొత్తాలకు విక్రయించడం ప్రారంభించింది. గతంలో ప్రభుత్వానికి యూనిట్కు (3 క్యుబిక్ మీటర్లు ఒకయూనిట్) రూ చెల్లించేవారు. ఈ సంస్థకు అప్పగించిన తరువాత యూనిట్కు రూ 1000 నుంచి 12 వందలకు వేబిల్లులను విక్రయిం స్తున్నారు. దీంతో ఒక్కసారిగా నల్లరాయి పిక్కలోడ్ కు సుమారు 15 వందలవరకు ధర పెరగడంతో ఆ భారం వినియోగదారులపై పడింది. దీంతో పాటు విశ్వసముద్ర సంస్థ కార్యాలయం టెక్కలిలో ఉన్నకారణంగా టెక్కలి బిల్లులను ఇవ్వడంతో క్రషర్ యజమాను లు బిల్లుకోసం టెక్కలి వెళ్ళాల్సివస్తోంది. టెక్కలి బిల్లులు ఇస్తుండడంతో పొందూరు పరిశరాలలో నిర్వహిస్తున్న లీజు క్వారీలనుంచి రాయిని తెస్తున్న వాహనాలను అధికారులు పట్టుకుని బారీగా జరిమానాలు విధిస్తున్నారు. అధికారులతో పాటు విశ్వసముద్ర సంస్థ సెక్యూరిటీ పొందూరు పరిశరాలలో క్వారీ రాయిని. వాహనాలను అడ్డుకుని దౌర్జన్యా లకు పాల్పడుతున్నారు. వాహన డ్రైవర్లపై భౌతికదాడి చేస్తున్నారు. నరసాపురం వద్ద మంగళవారం విశ్వసముద్ర సంస్థ సెక్యూరిటీ రాయిని తరలిస్తున్న వాహనాలను పట్టుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారు. విడిచిపెట్టాలని కోరినా పట్టించుకోకపోవడంతో క్రషర్ యజమా మంగళవారం విశ్వసముద్ర సంస్థ రాయిని తరలిస్తున్న వాహనాలను అడ్డుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారు. విడిచిపెట్టాలని కోరినా పట్టించుకోకపోవడంతో క్రషర్ యజమా నులు నరసాపురం చేరుకుని ధర్నా నిర్వహించారు. విశ్వసముద్ర అధికారులు చేరుకుని యజమానులతో చర్చించారు. తాము తమ యజమానితో మాట్లాడాలని విశ్వసముద్రసం స్థ అధికారులు చెప్పడంతో ఇంకా సహించేది లేదని తక్షణమే పరిష్కరించాలని నినాదాలు చేసారు. రెండుగంటల పాటూ ట్రాఫిక్ నిలిచిపోవడంతో పొందూరు ఏఎస్ఐ రామచంద్రరావు సిబ్బందితో చేరుకుని ఇరువర్గాలతో చర్చింది తాత్కాలికంగా సమస్యను పరిష్కరించడంతో ట్రాఫిక్ అంతరాయానికి తెరపడింది. ఈ ధర్నా కార్యక్రమంలో క్రషర్ యాజయాన్యాల ప్రతినిధులు వి. సూరపునాయుడు. వి. వెంకటరావు, చోళ్ల శ్రీనివాసరావు, అప్పలరాజు. వెం కునాయుడు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించేందుకు కృషి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : గరుడభద్ర పంచాయతీ పరిధిలోగల మర్రిపాడు గ్రామ ప్రజలకు తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ గూడ గిరిజ ఈశ్వరరావు అన్నారు. జలజీవన్ మిషన్‌లో భాగంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సహకారంతో మంగళవారం తాగునీరు బోరుకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజల సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం.పార్వతీ, కె.వరలక్ష్మీ, ఎం.హిమావతి, కె.నీలవేణి, జి.హైమావతి, ఆర్.కమల, ఆర్.భాస్కరరావు, ఎం.చంద్రభూషణ్, ఎం.దాలయ్య, కె.విష్ణకుమార్, ఆర్.సంతోష్, ఆర్.తాతారావు, ఆర్.లక్ష్మణరావులు పాల్గొన్నారు.

రైతును బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : రైతు అన్నం పెట్టే వానిగా ఉండాలని, చేయిచాచే వానిగా ఉండకూడదని భావించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఏ సందర్భం లో కూడా రైతు ఇబ్బంది పడకూడదని రైతుకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని శాసనసభాపతి తమ్మినేని సీతారాం తెలిపారు. రైతును బలోపేతం చేయ డానికి చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మంగళవారం ఆమదాలవలస నియోజకవర్గం నాలుగు మండలాలకు సంబంధించి పట్టణంలో యంత్ర సేవా పథకం రెండవ విడత కింద రైతులకు యంత్ర పరికరాలను అందజేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ యంత్ర పరికరాల పంపిణీలో ప్రభుత్వం గ్రూప్‌కు 40 శాతం సబ్సిడీని, 50 శాతం బ్యాంకు ఋణంగా అందజేస్తుందని, 10 శాతం మాత్రమే గ్రూప్ సభ్యులు చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా తక్కువకే బహిరంగ మార్కెట్‌లో దొరికితే రైతు తీసుకోవచ్చని స్పష్టం చేసారు. ఒక్కో రైతు భరోసా కేంద్రానికి 15 లక్షల విలువైన యంత్ర పరికరాలను అందజేయడం జరుగుతోందని, దీనివలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతులకు విత్తనం నుండి విక్రయం వరకు ఆర్.బి.కె ల ద్వారానే జరుగుతోందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ముందు ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందని, వైయస్సార్ యాత్ర సేవా పథకం కింద ఆధునిక పనిముట్లను రైతులకు అందుబాటులో ఉంచుతుందన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలోని వ్యవసాయ సలహా మండలి నిర్దేశించిన అద్దె మేరకు యంత్ర పరికరాలను అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంక్రాంతికి వండుగలోగా అధికార యంత్రాంగం పూర్తి చేసిందని, ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలును మరింత మెరుగ్గా కొనుగోలు ప్రక్రియను పక్కా ప్రణాళిక ప్రకారం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లను జండా ఊపి స్పీకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

వడదెబ్బతో సొమ్మసిల్లిన పారిశుధ్య కార్మికురాలు

విశాలాంధ్ర-పొందూరు : మేజరుపంచాయతీ పొందూరులో వేతనాలు పెంపుకోసం పారిశుద్యకార్మికులు చేపట్టిన సమ్మె 6వ రోజుకు చేరింది. సమ్మెలో మహిళా కార్మికులు పాల్గొంటున్నారు. మంగళవారం సమ్మెలో పాల్గొన్న కార్మికులరాలు ఇంద్ర వడదెబ్బకు గురికావడంతో శిభిరంలోనే సొమ్మసిల్లి పడిపోయింది. దీంతో తోటికార్మికులు సపర్యలు చేసి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో కార్మికురాలు కోలుకుంటోంది.

చెరువు గర్భంలో జగనన్న కాలనీ ఇళ్లు

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న కాలనీ పేరుతో చెరువు గర్భం, కోర్టు కేసులో ఉన్న భూముల్లో జగనన్న కాలనీ ఏర్పాటు చేయడం వలన లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పలాస నియోజకవర్గం జనసేన నాయకులు కె.దుర్గారావు తెలిపారు. మండలంలో గరుడఖండిలో చెరువు గర్భంలో పేదలకు కేటాయించిన జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాసయోగ్యం కాని ప్రదేశంలో ఇళ్ల స్థలాలు కేటాయించడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ల పూర్తయినప్పటికీ అక్కడ కనీసం 5శాతం ఇళ్లు కూడా పూర్తి కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 1.80 లక్షల తప్పా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీ, గృహాలు మంజూరు చేస్తుందని, ప్రచారాలు చేసుకోవడం తప్పా ప్రజలకు చాలా ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు.

ఒరిస్సా రైలు ప్రమాద మృతులకు విద్యార్థుల నివాళి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఇటీవల ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి చేకూరాలని సంతబొమ్మాలి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి కే కృష్ణారావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. అలాగే వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అలాగే నౌపడా శాఖ గ్రంథాలయంలో విద్యార్థులు నీతి కథల పుస్తకాలు దేశ నాయకులు చరిత్ర పుస్తకాలను గ్రంథాలయాధికారిని బి రూపావతి ఆధ్వర్యంలో చదివించారు. ఆయా కార్యక్రమాల్లో పాఠకులు, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ఎం నీలకంటేశ్వర రావు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు ఎంపిక పత్రం అందజేత



విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి వన్ సచివాలయ పరిధిలో క్లస్టర్ నెంబర్ 19 లో నూతన వాలంటరీగా దున్న హేమలత కు స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతుల మీదుగా గ్రామ వాలంటీర్‌గా ఎంపిక పత్రాన్ని అందజేశారు. గతంలో వాలంటీర్ రిజైన్ చేయడం వల్ల నూతన వాలంటరీగా దున్న హేమలత ను గ్రామ వాలంటీర్ ఎంపిక పత్రాన్ని అందజేసినట్లు మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు నెయ్యల కృష్ణారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాత చెరువు అభివృద్ధికి భూమిపూజ

విశాలాంధ్ర-సోంపేట : మండలం పలాసపురం పంచాయతీ లక్కవరంగ్రామానికి చెందిన పాతచెరువులో రక్షణ గోడ నిర్మాణానికి జెడ్పీటిసి తడక యశోద, సర్పంచ్ తడక జోగారావు మంగళవారం భూమిపూజ చేశారు. జాతీయ ఉపాధి హామీపథకంలో భాగంగా అమృత్ సరోవర్ పథకం కింద పాత చెరువును సుందరీకరణ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ రమణమూర్తి, పిఆర్‌సి ఇంజనీర్ ధనుంజయరావు, సనపల శ్రీరామ్మూర్తి, పిరియా కృష్ణారావు, దున్న మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఏపీ పీజీ సెట్ పరీక్షలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : పీజీ కోర్సుల్లో ప్రవేశం ఏపీ పీజీ సెట్ - 2023 పరీక్షలు ఆన్లైన్లో మంగళవారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఈ పరీక్షలో రెండు కేంద్రాల్లో నిర్వహిస్తున్నారు. మూడు షిఫ్టులో నిర్వహిస్తున్న ఈ పరీక్షలు శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం), శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల) కేంద్రంగా జరుగుతున్నాయి. మొదటి స్విఫ్ట్‌లో నిర్వహించిన ఇంగ్లీష్ కు 68కు 53 మంది. రెండో షిఫ్ట్‌లో బాటని, మ్యాథమెటికల్ సైన్సెస్‌కు 256కు 197 మంది. మూడో షిఫ్టులో హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌కు 80కి 72మంది హాజరయ్యారు. ఈ పరీక్షలు ఈనెల 10వ తేదీ వరకు నిర్వహిస్తారు.

కబడ్డీ విజేత గొదలామ్ జట్టు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈమండలం మలగాం పంచాయతీ ఉదయపురం గ్రామంలో అంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేసిన సందర్భంగా, నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గొద లామ్ కబడ్డీ జట్టుకు ప్రథమ స్థానం లభించింది. అలాగే కొల్లిపాడు కబడ్డీ జట్టుకు ద్వితీయ, తృతీయ స్థానం లభించింది. గెలు పొందిన విజేతలకు గొదలామ్ వీరాంజనేయ స్వామి వ్యాయామ కేంద్రం కోచ్ పిలక ధనుంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బహుమతులను పంపిణీ చేశారు. గవరయ్య, ఈశ్వరరావు, సురేష్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఫ్రీ ఆడిట్‌తో పారదర్శకత

- కొత్త విధానంతో నిధులు పదిలం
- 123 మున్సిపాలిటీల్లో అమలు
- స్టేట్ ఆడిట్ డైరెక్టర్ హరి ప్రకాశ్ రెడ్డి

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రభుత్వ పద్దులు ఫ్రీ ఆడిట్ విధానంతో పారదర్శకంగా ఉంటుందని, ఈ విధానం ద్వారా నిధులు పదిలంగా ఉంటాయని స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఆర్ హరి ప్రకాష్ స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పురపాలక సంఘం ఆర్థిక శాఖ సమ్మతితో ఫ్రీ ఆడిట్ విధానాన్ని ఈ ఏడాది నుంచి రాష్ట్రంలోని 123 పురపాలక సంఘాల్లో అమలు చేయనున్నట్లు వివరించారు. ప్రయోగాత్మ కంగా దేవాదాయ శాఖలో ఫ్రీఆడిట్ విధానాన్ని నిర్వహించడంతో వాటి ఆదాయ మార్గాలు పెరిగాయని వివరించారు. అలాగే పుర పాలక సంఘాల్లో కూడా ఈవిధానం సిఎఫ్ఎంఎస్ ద్వారా ఆన్లైన్ ఉన్నట్లు తెలియజేశారు. పోస్ట్ ఆడిట్ తో ఏర్పడిన ఇబ్బందుల దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘ కమిషనర్లు ఫ్రీ ఆడిట్ విధానానికి సుముకుత చూపారన్నారు. చిత్తశుద్ధితో వ్యవహరిస్తే ప్రభుత్వానికి అదనవు వేయం నివారించవచ్చు అన్నారు. ఆడి విధానం చట్టబద్ధత కలిగిన శాఖగా తెలిపారు. పనులు చేపట్టి బిల్లులు చెల్లించే సమయంలో ఆడిట్ చేయటం వలన పారదర్శకత ఉంటుందన్నారు. పోస్ట్ ఆడిట్‌లో ఉన్న లోపాలను సవరించాల్సి వచ్చేదని, ఫ్రీ ఆడిట్‌తో నిధులు దుర్వినియోగం తగ్గుతుందన్నారు. 74 జీవో నెంబర్ ప్రకారం పురపాలక సంఘాల్లో ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని శ్రీకాకుళం జిల్లా నుంచి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్టేట్ ఆడిట్ సభ్యులు పురపాలక సంఘ ఉద్యోగులు సమన్వయం తో వ్యవహరించి ప్రయోగాత్మకంగా నిర్వహించి నటువంటి ఈ ఆడిట్ ద్వారా ప్రభుత్వ నిధులు ఆదా చేయవచ్చన్నారు. మున్సిపాలిటీలో అమలుపరి చేందుకు సిఎఫ్ఎంఎస్ సాఫ్ట్వేర్ విధానాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖలో 2000 ఒక వంద కోట్ల రూపాయలు నిధులకు సంబంధించి ఈ విధానంతో ఆడిట్ జరిపామని సుమారు 25% నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడ గలిగామన్నారు. ఫ్రీ ఆడిట్‌పై ప్రభుత్వాలకు నమ్మకం కలిగిందని వివరించారు. గత ఏడాది 15వ ఆర్థిక సంఘం నిధులను ఫ్రి ఆడిట్ చేయటంతో 100% ఆడిట్ చేసిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందన్నారు. దీంతో నిధులు పుష్కలంగా విడుదల అవుతున్నట్లు తెలిపారు. సంస్కరణలతోనే ధనం దుర్వి నియోగం కాకుండా ఉంటుందని ఈ విధానం ద్వారా ఐదు రోజులలో ప్రతి పని వివరాలు పూర్తి చేయవచ్చు అన్నారు. ఎం ఐ ఎస్ పాత్ర ద్వారా మన దరఖాస్తులు వాటి స్థితిగతులు ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చని వివరించారు. చిత్తశుద్ధితో అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా అందరు ఆడిటర్లకు లాప్టాప్ లు ప్రభుత్వమే సమకూరుస్తుందని తెలియజేశారు. ముందుగా నూతన ఆడిట్ విధానంపై ఇచ్చాపురం పలాస ఆముదాలవలస శ్రీకాకుళం మున్సిపల్ ఉద్యోగులకు ఆడిటర్లకు శిక్షణ ఇచ్చారు. ఆర్థిక సంఘం మార్గదర్శకాలు ప్రకారం గడువులోగా ఆడిట్ ప్రక్రియ పూర్తి చేయవచ్చన్నారు. ఈ శిక్షణలో భాగంగా ఆన్లైన్, ఆఫ్లైన్ విధానాల ద్వారా సరైన ఫలితాలు వస్తాయన్నారు. ఆన్లైన్ చేసే సమయంలో హెల్ప్ డెస్క్ అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు వాటి ద్వారా చిన్నచిన్న సమస్యలను పరిష్కరించవచ్చు అన్నారు. ఇప్పటికే కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఉందని తో సరైన ఫలితాలు రావడంలేదని గుర్తించి హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాలో నోడల్ అధికారిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పని మూలంగా ఆడిట్ నిర్వహించడం జరుగు తుందని అంతర్గతంగా పరిశీలించి పనిచే యాలన్నారు. కమిషనర్లు రవి సుధాకర్, రమేష్, నాగేంద్ర, అసిస్టెంట్ ఆడిటర్ అధికారులు రామన్న, సూర్యారావు, మురళీకృష్ణ, రామ్మోహన్ రావు, అప్పారావు, సీనియర్ ఆడిటర్లు సుందర్ రావు, జ్యోతి ప్రసాద్, హేమలత, రవికుమార్, రాజు, ప్రదీప్, హేమ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంభానికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : సమాజం కోసం పని చేసి పరమపదించిన జర్నలిస్ట్‌గా వై.ఎస్.ఆర్. మూర్తిని ప్రజలు ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఇటీవల మరణించిన జర్నలిస్ట్ కుటుంబాన్ని మంగళవారం తెలుగుదేశం పార్టీ బి.సి (రెడ్డిక)సాధికారిత సమితి కన్వీనర్ కొండా శంకర్, తెలుగు మహిళా జిల్లా కార్యదర్శి ఆశి లీలారాణి, గిలాయి క్రిష్ణ, దక్కత విశ్వనాధం తదితరులతో కలిసి ఎమ్మెల్యే పరామర్శించి జర్నలిస్ట్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జీవితం పలువురికి ఆదర్శం

సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-గార : విద్యార్థి దశలో విప్లవ గాయకుడిగా, పార్టీ నిర్మాతగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి జాతీయ, అంతర్జాతీయ నేతగా కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఎదిగిన తీరు ఆదర్శనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరాంమూర్తి అన్నారు. శ్రీకాకుళం నగరంలోని రామ లక్ష్మణ కూడలి వద్ద ఉన్న దాసరి నాగభూషణ్ క్రాంతి భవన్ వద్ద చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన సిపిఐ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు సిపిఐ పార్టీలో నిర్మాణాత్మకమైన పాత్రను పోషించడంతోపాటు బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసే వారిని గుర్తు చేసుకున్నారు. ఆయన జీవితం ఎంతో నిరాడంబరంగా సాగిందని అన్నారు. సిపిఐ పార్టీ టౌన్ సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ అగ్రనాయకుడు చంద్ర రాజేశ్వరరావు సిపిఐ పార్టీ ఫౌండర్‌గా కొనసాగుతూ తమకున్న ఆస్తులను సైతం స్వచ్ఛందంగా పార్టీతో పాటు ప్రభుత్వానికి దానం చేసిన ఘనమైన నేతని కొనియాడారు. ఇటువంటి మహోన్నతమైన వ్యక్తులు సిపిఐ పార్టీకి చెందినవారు కావడం ఎర్రజెండాకే అపూర్వమైన గౌరవమని, ఆయన జయంతిని ఈ సందర్భంగా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా చంద్ర రాజేశ్వరరావు అమరహే, ఆయన ఆశయాలను కొనసాగిద్దాం అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగర కార్యదర్శి డోల శంకరరావు, సహాయ కార్యదిర్శి కొమర బాస్కరరావు, పార్టీ నాయకులు పట్టా ప్రసాద రావు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ, నిబద్ధతగల పార్టీ కార్యకర్తలే బీజేపీ బలం

బీజేపీ శ్రీకాకుళం అసెంబ్లీ ఇంఛార్జ్ చల్లా వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-ఆరసవల్లి : ప్రధానమంత్రిగా నరేంద్ర మోడి 9 ఏళ్ల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం ప్రచార కార్యక్రమాలలో భాగంగా, ఈ రోజు బిజెపి శ్రీకాకుళం అసెంబ్లీ ఇంఛార్జ్ చల్లా వెంకటేశ్వర రావు అధ్వర్యంలో శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలో లేకపోయినా కూడా దశాబ్దాలకు పైగా నిజాయితీగా, నిబద్ధతతో, స్వంత ఖర్చులతో పార్టీకి సేవచేస్తున్న కార్యకర్తలు ఎంతోమంది బిజెపిలో ఉన్నారని చల్లా వెంకటేశ్వర రావు తెలియజేసారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమా మహేశ్వర రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జిలు మాట్లాడుతూ 30 సంవత్సరాలకు పైగా పార్టీకి సేవలందిస్తున్న కార్యకర్తలు అనేకమంది మన జిల్లాలో ఉన్నారని తెలిపారు. మోడి 9 ఏళ్ల సుపరిపాలన వేడుకల సందర్భంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో సీనియర్ కార్యకర్తలతో కలిసి ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకోవడం, వారికి పార్టీ ఇస్తున్న గౌరవానికి నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ కార్యకర్తలైన పండి యోగేశ్వరావు, మైలపల్లి అప్పారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధి, బిజెపి జిల్లా కార్యదర్శి గంగు శ్రీదేవి, పూడి బాలాదిత్య, జిల్లా ఐటి ఇంఛార్జ్ రావాడ పురుషోత్తం, సాధు కిరణ్ కుమార్, శిమ్మ రాజారావు, మూకళ్ళ లక్ష్మీనారాయణ, రుప్పా రమేష్ బాబు, బలగ సింహాద్రి, సాధు మల్లేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం దిశగా వార్డు స్పందన

విశాలాంధ్ర-టెక్కలి : ప్రజానిక సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్క సమస్యను తెలుసుకునే విధంగా వార్డ్ స్పందన కార్యక్రమంను సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ వాణి శ్రీనివాస్ టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దువ్వాడ వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి ఒక్కరి సమస్యలతో పాటు తాగునీరు, కాలువ సమస్యలు, సంక్షేమ పథకాలు అమలు వాటి సాంకేతిక సమస్యలు అర్హులు అందరికీ అన్ని విధాల పథకాలు వాటి పనితీరు సరైన పద్దతిలో జరుగుతుందా లేదా లేకపోతే ఆ సమస్యలు వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ప్రతి సచివాలయం పరిధిలో వార్డు స్పందన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ప్రతి సచివాలయం పరిధిలో వార్డ్ స్పందన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమం ద్వారా మీ సమస్యలను నేరుగా సబ్ కలెక్టర్ కి విన్నవించుకోవచ్చని సమస్యలను తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతిఒక్క వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, ప్రజలు వారి పరిధిలోని సమస్యలను వినిపించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమనికి టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని దువ్వాడ వాణి శ్రీనివాస్, ఎంపీపీ ఆట్ల సరోజినమ్మ,స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండెల.సుజాత,వార్డు సభ్యులు సువ్వారి రాజేష్, దివ్వల పొలయ్య, వైశ్యరాజు అశోక్, దుప్పల శ్రీనివాస్, స్థానిక మండల అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జెడ్పీ చెయిర్‌పర్సన్ పరామర్శ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇటీవల 18వ వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు తండ్రి మరణించడంతో అతన్ని మంగళవారం జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ పరామర్శించారు. రత్తకన్నలో కౌన్సిలర్‌ను కలిసి తన సంతాపాన్ని వ్యక్తం చేసారు. ఆమెతో పాటు 19వ వార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి, వై.సి.పికి చెందిన పిలక సంతోష్, జయరాం, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలు మెరుగుపర్చండి

టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం మసాహెబ్‌పేట గ్రామంలో వైద్య సేవలు మరింత మెరుగుపర్చాలని, తాగునీటిని తనిఖీలను పంపించాలని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం విశాలాంధ్రలో గ్రామాల్లో విజృంభిస్తున్న డయేరియా వచ్చిన కథనాన్ని స్పందనగా మసాహెబ్ పేటలో కొత్తపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారు లతో వైద్య శిభిరం నిర్వహించారు. ఇందులో భాగంగా సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మసాహెబ్‌పేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్యం పనులు నిర్వహించాలని, వేడినీటిని త్రాగాలని, జింక్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. గ్రామంలో డయేరియాపై ఆరా తీయగా అయితే గత రెండురోజులుగా 30 మంది రోగులు ఉన్నప్పటికీ ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయని గ్రామస్థులు వైద్యులు ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి బోడ్డేపల్లి మీనాక్షి, డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ వరుణ్, తహసీల్దార్, జామి ఈశ్వరమ్మ, డిప్యూటీ తహసీల్దార్ ఆర్.మధు, సర్పంచ్ ప్రతినిధి సంపతిరావు హేమసుందరరాజులు ఉన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి బోడ్డేపల్లి మీనాక్షి డయేరియా ఉన్న గ్రామాలను సందర్శించి అక్కడ వైద్య సిబ్బందిని పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

పుస్తకాల పంపిణీ పూర్తి చెయ్యాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : త్వరలోనే పాఠశాలలు తెరుచుకోనున్నాయని, ఆ నాటికి అవసరమైన అన్ని పనులు పూర్తి చేయాలని డెప్యూటీ డి.ఈ.ఓ పగడాలమ్మ అన్నారు. స్థానిక ఎం.ఈ.ఓ కె. అప్పారావుతో కలిసి మంగళవారం స్థానిక సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులు పరిశీలించారు. స్టాక్ పాయింట్ నుండి అన్ని పాఠశాలకు అవసరమైన పుస్తకాలను నిర్ణీత సమయంలో పంపిణీ చేయాలని సూచించారు. ఆమెతో పాటు సర్వశిక్షా అభియాన్ సిబ్బంది ఈ పర్యటనలో పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన పలాస బార్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర-పలాస: జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానాను మంగళవారం పలాస బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలాస కోర్టుకు సంబంధించి పలు సమస్యలను జిల్లా జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించి పలు సూచనలు చేశారు. నూతన కమిటీ సభ్యులను అభినందించారు. జిల్లా జడ్జిని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.విశ్వేశ్వరరవు, సెక్రటరీ పిండి వెంకటరావు, జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్ అనిల్‌రాజు, సభ్యులు వై.హేమకుమార్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ సన్యాసినాయుడు, లోక్ అధాలత్ పర్మనెంట్‌మెంబర్ సువర్ణ రాజు పాల్గొన్నారు.

అట్టహాసంగా మాతృమూర్తి యువజన సేవా సంఘం 14వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కవిటి : మండలంలో కుసుంపురం కేంద్రంగా పనిచేస్తున్న మాతృమూర్తి యువజన సేవా సంఘం 14వ వార్షికోత్సవం వేడుకలు అట్టహాసంగా బల్లిపుట్టుగ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బల్లిపుట్టుగ గ్రామ సర్పంచ్ కన్య రజనీకుమార్ దొళాయి,అనింగి మాధవరావు, ఇతర గ్రామాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి రజనికుమార్ మాట్లాడుతూ మాతృమూర్తి యువజన సేవ సంఘం సేవలు మరువలేనివి అన్నారు.సమాజ సేవలో యువత కీలకపాత్ర వహించాలన్నారు. ఈ సందర్భంగా కుసుంపురం గ్రామానికి చెందిన పదిమంది మహిళలను, ఆడపడుచులకు సత్కారం చేశారు.వారితో పాటు బల్లిపుట్టుగ సర్పంచ్ శ్రీకన్య రజినీకుమార్, సమాజ సేవకులు అనింగి మాధవరావు, ఉపాధ్యాయులు ఢిల్లీ బిసాయి, ఎస్.శారద, రఘునాథ్ పాణిగ్రాహి తదితరులను సత్కారం చేశారు. రెండు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమలో కుసుంపురం సర్పంచ్ ఊర్మిళ శివ బిసాయి, ఎంపీటీసీ కర్రి పద్మావతి సత్యనారాయణ, బల్లిపుట్టుగ గ్రామ ప్రజలు, మాతృమూర్తి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ సామాజిక తనిఖీ మండల సమావేశం

విశాలాంధ్ర-కవిటి: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీ మండల సమావేశం కవిటి వెలుగు కార్యాలయం ఆవరణంలో మంగళవారం ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పిడి ఈస్వరూపారాణి పాల్గొన్నారు. ఈ సామాజిక తనిఖీలు 01-04-2022,23 సంవత్సరానికి సంబంధించిన 1234 పనులు గాను 10 కోట్ల 37 లక్షల రూపాయలు ఖర్చులపై వివిధ గ్రామ పంచాయతీలోని మే నెల 21 తేదీ నుండి ఈనెల 6వ తేదీ వరకుసామాజిక నిర్వహించినట్లు ఎస్‌ఆర్పి బి దాసు తెలిపారు. మెటీరియల్ పనుల రూపంలో 2 కోట్ల 52 లక్షల రూపాయలు, వేతన దారులకు వేతనం రూపంలో ఏడు కోట్ల 84 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు.వివిధ పంచాయతీలో సమగ్రంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పంచాయతీల్లో డీఆర్పీలు తమ నివేదికలను చదివి వినిపించారు. ప్రతి పంచాయతీలో మాస్టర్‌లో దిద్దివేతలు,కొట్టివేతలు, పేర్లు నమోదు, వేతనం దారుల సంతకాలు లేకపోవడం ఉన్నట్లు తెలిపారు. ప్రతి పంచాయతీలో కూలీల సంతకాలు లేకుండా వేతనాలు అందజేయడం జరిగిందని తెలిపారు. లండారిపుట్టుగ పంచాయతీలో ఉపాధి హామీ పనుల్లో తమకు కావలసిన వారికి పనులు కల్పించారు తప్ప మిగిలిన వారికి పనులు కల్పించలేదని సామాజిక తనిఖీ లో యువత ఫిర్యాదు చేశారు.దీనిపై ఏపీడి అమ్మి నాయుడు ఎంక్వైరీకి ఆదేశించారు. గొర్లపాడు పంచాయతీలో మస్టర్లలో కూలీల హాజరు రోజువారీగా వేయటంలేదని తెలిపారు. దీనిపై ఏపీడి ఎంక్వయిరీ కి ఆదేశాలు జారీ చేశారు. గొర్లపాడు లో తప్పులున్నాయంటూ 3 రూపాయలు రికవరికి వేశారు.ఈ కార్యక్రమంలో ఏపీడి ఎస్ అమ్మి నాయుడు,జిల్లా విజిలెన్స్ అధికారి భావన లవరాజు, హెచ్ ఆర్ మేనేజర్ శ్రవణ్ కుమార్,ఎంపీడీవో పి సూర్యనారాయణ రెడ్డి, ఏపీవో భాస్కర్,వివిధ గ్రామాల పంచాయతీల సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఎంఎస్‌ఆర్ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వాలంటీర్ తులసి ఉదారత

విశాలాంధ్ర - కవిటి : మండలం లోని బెజ్జిపుట్టుగ గ్రామం క్లస్టర్ 26 గ్రామ వాలంటీర్ లండ తులసి విశాఖ పట్నం వెళ్లి పొందల భూదేవికి పింఛన్ అందజేసి తన ఉదారతను చాటుకుంది. ఇటీవల ప్రమాదవశాత్తు పొందల భూదేవి జారిపడి మోకాలు విరిగి విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయాన్ని సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి ద్వారా తెలుసుకున్న వాలంటీర్ లండ తులసి విశాఖ పట్నం చేరుకొని పొందల భూదేవికి 2750 రూపాయలు వితంతు పెన్షన్ అందజేసింది.ఈ సందర్భంగా గ్రామ వాలంటీర్ తులసి సేవలను స్థానిక సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి తో పాటు గ్రామస్తుల పి జానకి రామయ్య, ఎస్పీ ప్రవీణ్,పి తేజేశ్వరరావు అభినందించారు.

భక్తి శ్రద్ధలతో చింతామణి అమ్మవారికి పూజలు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని ప్రగడపుట్టుగ గ్రామస్తులు చింతామణి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారి ప్రతిరూపమైన గజముద్దను గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు.

ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ అమ్మవారి పీఠాన్ని మోస్తూ కవిటి గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీ నోటిఫికేషన్లపై దుమారం

రామయ్యపట్నంలో రాజకీయ ఒత్తిళ్లతో బిసి-బి అభ్యర్థినికి అన్యాయం

విశాలాంధ్ర-సోంపేట : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో సిబ్బంది నియమాకానికి సంబంధించిన నోటిఫికేషన్‌లు దుమారం రేపుతున్నాయి. సోంపేట మండలం గొల్లగండి పంచాయతీ రామయ్యపట్నం గ్రామంలో ఐసిడిఎస్ అధికారులు ఏప్రిల్ నెలలో జారీ చేసిన నోటిఫికేషన్ రోస్టర్ ప్రకారం సహాయకురాలి పోస్టును బిసి-బికి వర్తింపజేశారు. ఈ సామాజిక వర్గం నుంచి ఒకేఒక్క మైనార్టీ అభ్యర్థిని ధరఖాస్తు చేసుకోగా అధికారపార్టీకి చెందిన కొందరు నేతల ఒత్తిళ్లతో సంబంధిత అధికారులు అభ్యర్థినికి ఇంటర్వ్యూ నిర్వహించి నియామకం చేపట్టకుండా వెంటనే మేనెలలో మరో నోటిఫికేషన్ జారీ చేసి ఓబిసి కేటగిరిలో రిజర్వేషన్ వర్తింపజేయడం వల్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మొదట వెలువడిన నోటిఫికేషన్‌లో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థినిని తప్పించాలన్నది కొంత మంది నేతలు లక్ష్యంగా పెట్టుకుని అధికారులపై తీవ్ర ఒత్తిడిలు తెచ్చి చివరకు కొత్త నోటిఫికేషన్ జారీచేయించిన పరిస్థితి రామయ్యపట్నం అంగన్వాడీ కేంద్రం విషయంలో నెలకొంది. అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం స్థానికులు వ్యక్తం చేస్తుండగా వైకాపా నేతల తీరును గొల్లగండి పంచాయతీ తీవ్రంగా నిరసిస్తుంది. వివరాల్లోకి వెళితే ఎంతో కాలంగా ఖాళీగా ఉన్న రామయ్యపట్నం అంగన్వాడీ సహయకురాలు పోస్టు నియామకానికి ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీ కాగా అదే గ్రామానికి చెందిన బిసి-బి మహిళ తెలుకల నీలవేణి ధరఖాస్తు చేసుకున్నారు. మందస ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులు నామినేషన్‌ను పరిశీలించి పలాస ఆర్డీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ కూడా నిర్వహించారు. అక్కడ నుంచి రిజర్వేషన్ అనుకూలంగా లేక తమ వర్గీయులకు అవకాశం దక్కక నలిగిపోయిన కొంత మంది వైకాపా నేతలు ఉన్నతస్థాయి రాజకీయనేతలతో ఐసిడిఎస్ అధికారులపై ఒత్తిళ్లుపెంచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేతల పట్టుదలకు అధికారులు కూడా తలొంచక తప్పలేదని ఆ పంచాయతీ ప్రజలు పేర్కొంటున్నారు. ధరఖాస్తు చేసుకున్న నీలవేణి స్థానికంగా ఉండడంలో గాని అడిగిన ప్రశ్నలకు సరిగా సమాధానం చెప్పలేదని అందుకే నీలవేణి నియమాకానికి రద్దు చేసిందని మందస సిడిపిఓ వసుంధరదేవి విశాలాంధ్రకు వివరణ ఇవ్వడం గమనార్హం. దీంతో గొల్లగండి పంచాయతీలో సర్పంచ్ నాగం భాస్కరరావుతో పాటు పలువురు యువకులు ఐసిడిఎస్ తీరుపైతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని, దీనిపై ఇప్పటికే కోర్టులోకేసు వేసి అన్ని వివరాలు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఐసిడిఎస్ అధికారుల తీరు పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాల కమిటీకి రాజకీయాల రుద్దకండి

- పనులపై నిర్లక్ష్యం వద్దు
- నాడు-నేడు సమీక్షలో 'సభాపతి'

విశాలాంధ్ర-ఆముదాలవలస : విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పాఠశాల పేరెంట్ కమిటీలలో రాజకీయ ప్రమేయం రుద్దడం సబబు కాదని శాసనసభాపతి తమ్మినేని సీతారామన్నారు. మంగళవారం స్థానిక కళ్యాణ మండపంలో నాడు నేడు పనులపై జరుగుతున్న లోపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోలుగు పాఠశాలలో ఇప్ప టివరకు పేరెంట్ కమిటీ నియామకం జరగలేదని దీంతో అభివృద్ధి నిలిచిపోయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ విష యంపై స్పందించిన తమ్మినేని కమిటీలపై రాజకీయాలు రుద్దటం పేదవారు చదువుకునే విద్య పైన ఈర్ష్య భావాలు ఎందుకని ప్రశ్నించారు. విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో ప్రజలను భాగస్వామ్యం చేయడం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన ఆశయాలకు అనుగుణంగా అంతా సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. పొందూరు, కింతలి జూనియర్ కళాశాలలో పనులు నడుస్తున్న తీరుపై సమీక్ష నిర్వహించగా జేఈ జగదీష్ స్థానిక నాయకులతో కొమ్ముక్కై పనులు ముందుకు సాగనివ్వడం లేదని కమిటీ చైర్మన్ స్పీకర్ వద్ద ప్రస్తావించారు. దీంతో ఆగ్ర హించిన సీతారాం ఆ కళాశాలల ప్రిన్సిపల్ ఎందుకు రాలేదని ప్రశ్నించగా మూల్యాంకనం పనిపై వెళ్లారని జేఈ వివరించారు. మీరు స్పాట్ పనులకు వెళితే ఈ స్పాట్ లో ఏం జరుగుతుందో వారికి ఎలా తెలుస్తుందని ఇలా అయితే స్పాట్ పెట్టాల్సి ఉంటుందని మందలించారు. పనులు నిర్వహణలో గ్రామస్తులతో సమన్వయం చేసు కొని వెళ్లాలన్నారు. పనులు పూర్తి చేస్తారని అడుగగా జులై 15 కు ప్రారంభోత్సవానికి అందిస్తామని జై తెలిపారు. ఇంజనీరింగ్ అధికారి కిరణ్ తీరు బాగాలేదని స్థానిక నాయకులు డీఈవో, సర్వ శిక్ష అభియాన్ పీవోల సమక్షంలో వెల్లడించగా మీరు మార్చుకోకుంటే వేటు తప్పదని హెచ్చరించారు. పిఓ రోణంకి జయ శంకర్ ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం చెబుతూ కొన్ని పాఠశాలలో మిగులు నిధులను ఇతర పాఠశాలలకు తరలించామని తెలిపారు. వాటిని ఏ పాఠశాల నుండి తరలించారు ఆ హెచ్‌యం తరలించిన మొత్తానికి చెక్కును అందించాలని, దానిని ఏ పాఠశాలకు కేటా యించారు వారు అకౌంట్లో వేసుకుంటే ఆ మొత్తం పాఠశాల క్రితలో జమవుతాయి అన్నారు. అలా చేయకుండా కొత్త అకౌంట్లు తీసుకొని నిధులు రాలేదని చెబుతున్నారని పీవో తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 38 జూనియర్ కళాశాలలకు అదనపు భవనాలు, మరమ్మత్తులకు 22 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. గోకర్ణపల్లి పాఠశాలలో 59 లక్షలు విడుదలైన ప్పటికీ పనులు చేయకపోవడంపై కారణాలు ఏమిటి అని స్పీకర్ ప్రశ్నించారు. పేరెంట్ కమిటీలు లేని పాఠశాలకు ఈ నెల 12వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తానని వివో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో నాలుగు మండలాల నాడు-నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వైఎస్ఆర్సిపి నాయకులు అధికారులు, సచి వాలయ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులే వ్యవస్థాపకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: వ్యవసాయ కళాశాల నైర నందు ఫైనల్ ఇయర్ విద్యార్థులే వ్యవస్థాపకులుగా సూర్య వెర్మిటెక్నాలజీ యూనిట్‌ను నడిపిస్తున్నారని కళాశాల వైద్యులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ పి. గురుమూర్తిలు అన్నారు. నైర కళాశాల విద్యార్థులు తయారుచేస్తున్న వెర్మిటెక్నాలజీని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కోర్సులో భాగంగా విద్యార్థులు వెర్మి కంపోస్టు, వెర్మీ వాష్ మరియు వెర్మి హేచరీని తయారు చేస్తున్నారని డా. శ్రీలత, డా.పి. గురుమూర్తి ఆధ్వర్యంలో ఈ వేర్మీ టెక్నాలజీ యూనిట్ నడపబడుతుందన్నారు. వర్మికంపోస్ట్‌లో ఎన్‌కెపీ (నత్రజని 2-3%, పొటాషియం 1.85-2.25%, భాస్వరం 1.55-2.25%), సూక్ష్మపోషకాలు, ప్రయోజనకరమైన నేల సూక్ష్మజీవులు మరియు 'మొక్కల పెరుగుదల హార్మోన్లు మరియు ఎంజైమ్‌లు' కూడా పుష్కలంగా లభిస్తాయన్నారు. అలాగే వేర్మి వాష్‌లో వివిధ ఎంజైమ్‌లు, మొక్కల పెరుగుదల హార్మోన్లు (ఐఏఏ), విటమిన్లు, నత్రజని 0.01-0.0001%, ఫాస్పరస్ 1.70% మరియు పొటాషియం 26 పీపీఎం వంటి పోషకాలు ఉంటాయన్నారు. ఈ యూనిట్‌లోని మొత్తం 13 విద్యార్థులు అభిలాష్, ఆకాంక్ష, అలేఖ్య, అంకిత సాయి, భార్గవి, హారిక, ఇందిర, లహరి, కిరణ్మయి, లోకేష్, లక్ష్మి భార్గవి, మధు సాయిశ్రీ, నాగలక్ష్మిలు వ్యర్థ పదార్థాలను ఉపయోగించి వేర్మీ కంపోస్టును తేయరు చేసి దాని యొక్క ప్రయోజనాలను రైతులకు వివరిస్తు సేంద్రీయ వ్యవసాయం మీద అవగాహన కల్పిస్తున్నారన్నారు. అలాగే తయారు చేసిన వేర్మి కంపోస్టును పొలాలకి, పండ్ల తోటలకు మరియు నర్సరీలకు ఎగుమతి చేస్తున్నారని తెలిపారు.

పారిశుధ్య పనులు పరిశీలన

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో మంగళవారం పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పారిశుధ్య పనులను పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్ పరిశీలించారు. ఎక్కడ చెత్తచెదారం లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

కళింగ ఆంధ్ర చరిత్రపై మరిన్ని అధ్యయనాలు జరగాలి

వీరకళింగం పుస్తకావిష్కరణలో మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : తెలుగు సాహిత్యాన్ని, భాషను విశిష్టత స్థాయికి తీసుకెళ్లిన కళింగాంధ్ర పై మరిన్ని అధ్యయనాలు జరగాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఏపీ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ రచించిన వీరకళింగం అనే చారిత్రాత్మక నవలా గ్రంధాన్ని మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వేదికగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చారిత్రిక రచనలు పరిశోధన సాహిత్యం ద్వారా అప్పటి వాస్తవ పరిస్థితులు నేటి తరానికి అవగతం అవుతాయని చెప్పారు. ఆయా ప్రాంతాల అభివృద్ధికి ఇతోదికంగా తోడ్పడే రచనలను అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమాజాన్ని చైతన్యపరిచే ప్రయోజనకర రచనలకు రచయితలు ముందుకు రావాలన్నారు. గ్రంథ తొలి స్వీకర్త, రాష్ట్ర తెలుగు సంస్కృత అకాడమీ చైర్పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ కళింగ నేల ఎన్నో చారిత్రిక అభ్యుదయ ఘటనలకు సాక్షిగా నిలిచిందన్నారు. అటువంటి వాటిని గ్రంథస్తం చేయటం నేడు ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ వర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు మాట్లాడుతూ కళింగ ఆంధ్ర సాహిత్యం భాష చరిత్ర తదితర అంశాలపై చేసే అధ్యయనాలకు వర్సిటీ అన్ని విధాల ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ ఏ రాజేంద్రప్రసాద్ వీరకళింగం నవల గ్రంథం రచయిత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్, ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో ఈ శివనాగిరెడ్డి, ప్రముఖ సాహితీవేత్తలు రాంభట్ల నృసింహ శర్మ, అట్టాడ అప్పలనాయుడు, నల్లి ధర్మారావు కార్యక్రమ సమన్వయకర్త గురుగుబెల్లి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవత సంబరాల్లో పాల్గొన్న మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: మండలం నగరంపల్లి పంచాయతీ కాశీనగర్ గ్రామంలో జరుగుతున్న పోలమ్మతల్లి సంబర మహోత్సవ వేడుకల్లో రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ నాయకులతో మంగళవారం పాల్గొన్నారు. ఈయన వెంట పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశవరావు, వంక నాగేశ్వరరావు, సంబరాల కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. అలాగే వంకులూరులో జరుగుతున్న కొండమహంకాళి గ్రామదేవత ముగింపు సంబరాల్లో మంగళవారం రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు.

చరిత్ర ప్రతిభావనుల చెంతకు మధుర చరితం

విశాలాంధ్ర-పలాస: ఇటీవల ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర గ్రూపు ప్రతిభావనులకు మధురచరితం ఆధ్వర్యంలో మంగళవారం అభినందన సత్కారం జరిగింది. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 925/1000 మార్కులతో జిల్లా టాపర్‌గా చరిత్ర సృష్టించిన ఇప్పిలి చామంతి సముచిత సత్కారాన్ని అందుకుంది. జగనన్న ఆణిముత్యాలు పురస్కారానికి కూడా అర్హత పొందిన ఈ విద్యార్థిని స్వస్థలం మెళియాపుట్టి మండలం జోడూరు. పలాసలో బంధువుల ఇంట్లో ఉంటూ చదువుకుంటుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాడ మోహనరావు, పిఈటీ అధ్యాపకులు పి.తవిటయ్య, చరిత్ర అధ్యాపకులు కొండల మధుబాబు, చామంతి తల్లిదండ్రులు సంంజీవరావు, పూర్ణ పాల్గొన్నారు. అలాగే ఇటీవల డాలసరిలో చరిత్ర విద్యార్థులు సవర రాజేశ్వరి (895/1000) , డబారుసింగ్‌లో మజ్జి రాజు (హిస్టరీలో 98/100)మార్కులకు కూడా వారి స్వస్థలాల్లో జ్ఞాపికలతో అభినందించారు.

బ్రెయిన్ డెత్‌తో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర-పొందూరు : మండలం బాణాం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మానాపురపు గోవిందరావు(46) మంగళ వారం బ్రెయిన్ డెత్ కారణంగా మృతిచెందాడు. తండ్యాం గ్రామానికి చెందిని గోవిందరావు మూడురోజుల క్రితం తీవ్రఅస్వస్థతకు గురి కావడంతో విశాఖపట్టణంలోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. బ్రెయి న్హెమరేజ్ గుర్తించి చికిత్స అందించినా ఫలితం లేకపోవడంతో మంగళవారం ఉదయం మృతిచెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉపాధ్యాయుడు గోవిందరావు మృతిపట్ల ఎంఈవో రామరాజు, ఉపాధ్యాయ సంఘనాయకులు బాణాం మాజీ సర్పంచ్లు పి.రవిబాబు, కె.వెంకటరమణ తదితరులు సంతాపం వ్యక్తం చేస్తారు.

రేషన్ సరుకులు సకాలంలో పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ సరుకులను వినియోగ దారులకు సకాలంలో అందజేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరావు అన్నారు. మంగళవారం మండలం చీపుర్లపాడు ఎండీయు వాహనం ద్వారా పంపిణీ చేస్తున్న వాహనాన్ని అయన పరిశీలించారు. అయితే ప్రతినిత్యం సరుకులు పంపిణీ చేయటానికి తాము సిద్దంగా ఉన్నప్పటికీ నెట్ వర్కు సమస్య వలన సకాలంలో అందజేయలేకపోతున్నామని ఎంపీడీఏ సనపల వెంకటరమణ తెలియజేయగా సంబందిత యంత్రాన్ని డీఎస్‌వో పరిశీలించగా అప్పటికే నెట్ వర్కు కొట్టుమిట్టాడుతూ జాప్యం జరగడాన్ని గుర్తించారు. అయితే దీనికి సంబందించి చర్యలు చేపడతామని పంపిణీలో జాప్యం జరగకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె. రాము, వీరాట్స్ జబినా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి డిపో మేనేజర్‌గా సీతారామనాయుడు

విశాలాంధ్ర -వలాన: పలాస ఆర్టీసి డిపో మేనేజర్ గా రోణంకి సీతారామ నాయుడు మంగళవారం పదవి బాధ్యతలు స్వీక రించారు. గతంలో ఉన్న డిపో మేనేజర్ శ్రీనివాసరావు బదిలీపై పాడేరు డిపో మేనేజరుగా పని చేసిన సీతారామనాయుడు బదిలీపై పలాస వచ్చారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రోణంకి సీతారామ నాయుడుకు ఆర్టీసి ఉద్యోగులు పలు యూనియన్ నాయకులు, ఆర్టీసి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.